GHMC hmda TS-bPASS
MAKAM GANGADHAR NETHA
President (GHMC)
Telangana Building Planners Association
SRI SWAMI ASSOCIATES
ARCHITECTS • ENGINEERS • SURVEYORS
We Undertake Building Plans, Lay-Out Plans & Permissions, LRS, BRS, Tax Assesments
వాస్తుకి బిల్డింగ్ ప్లానింగ్, నక్ష చేయబడును
డిజిటల్ లాండ్స్ సర్వే, లే-అవుట్లు,
నక్ష ప్లానింగ్ చేయబడును,
Auto DCR Online Up Loading, Pre DCR Cad Drawing
భవన నిర్మాణం దరఖాస్తు కొరకు సంప్రదించండి.
GHMC, HMDA, DTCP, TS-bpass - Layout`s, Building Permissions
H.No. 11-5-565, Bhagya Laxmi Towers, Opp: GHMC Circle Office, Saroornagar, Hyderabad - 500035
Mob : 9393929595

HAPPY Independence DAY
# క్రైమ్ మిర్రర్
Voice of Anti Corruption
## తెలంగాణ జిల్లాలు
శుక్రవారం 9-1-2026 పబ్లిషింగ్ సెంటర్ : హైదరాబాద్

## ఆచూకీ లేని సెంట్రల్ బ్యాంక్ గోల్డ్ అప్రైజర్..

వారంలో ఒకటి రెండు రోజులే హాజరు.. ఇబ్బందులు పడుతున్న ఖాతాదారులు..




9లో

## దృష్టిలోపం గల వారి కోసం శ్రవణ గ్రంథలయం ప్రారంభం

- రాష్ట్రంలోనే జిల్లాలో మొట్టమొదటి గ్రంథలయం
- సంగారెడ్డి జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య
- అంధులు సౌండ్ లైబ్రరీని సద్వినియోగం చేసుకోవాలి
- శాసనసభ్యులు చింతా ప్రభాకర్

5లో

## ఆరుట్ల దంపతుల స్మారక క్రీడోత్సవాలు వీక్షించి అభినందించిన మాజీ ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి

**ఆత్మకూరు(ఎం)క్రైమ్ మిర్రర్ జనవరి 08:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తెలంగాణ సాయుధ పోరాట నాయకులు డాక్టర్ ఆరుట్ల కమలాదేవి రామచంద్రారెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆలేరు నియోజకవర్గ స్థాయి ఆరుట్ల దంపతుల స్మారక క్రీడోత్సవాలను మాజీ ప్రభుత్వ విప్ ఆలేరు తాజామాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి వీక్షంచి క్రీడాకారులను అభినందించారు. ఈ సందర్భంగా గొంగిడి సునీత మహేందర్ రెడ్డి మాట్లాడుతూ గ్రామీణ క్రీడలను ప్రతి ఒక్కరూ ప్రోత్సహించాలని కోరారు . క్రీడల్లో గెలుపు ఓటమి సహజమని అన్నారు.అనంతరం గొంగిడి సునీత మహేందర్ రెడ్డిని స్థానిక సర్పంచ్ బీసు ధనలక్ష్మి చందర్ గౌడ్ శాలువతో సత్కరించారు. సర్పంచ్ బీసు ధనలక్ష్మి చందర్ గౌడ్, ఎం ఈ ఓ కె మహాదేవ రెడ్డి , ఉప సర్పంచ్ మజ్జిగ నరేష్, మాజీ జడ్పీటీసీ సభ్యులు ప్రతికంఠం పూర్ణ చందర్ రాజు, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు బీసు చందర్ గౌడ్, బిఆర్ఎస్ జిల్లా నాయకులు యాస ఇంద్రారెడ్డి,బిఆర్ఎస్ మహిళా విభాగం మండల అధ్యక్షరాలు సోలిపురం అరుణ ఉపేందర్ రెడ్డి,మాజీ ప్రజా ప్రతినిధులు,వివిధ పార్టీల నాయకులు,యువజన సంఘాల ప్రతినిధులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.



8 లో

## ఎవరు ఇబ్బంది పడితే మాకేం మేము అనుమతిస్తాం

- అనంతగిరి కొండపై సినిమా షూటింగ్...
- అధికారుల తీరు పై వాహనదారుల మండిపాటు..
- దౌర్జన్యంగా వాహనాలు నిలిపివేసిన షూటింగ్ బౌసర్లు.
- భయాందోళనకు గురై ఇబ్బందులు పడ్డ వాహనదారులు...
- మా వాహనాలు ఆపే అధికారం సినిమా షూటింగ్ వారికి ఎక్కడిదంటూ వాహనదారుల విమర్శలు
- సినిమా షూటింగ్ ఉందని అధికారులు ముందే ఎందుకు తెలియజేయలే..?

# రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రజల భాగస్వామ్యం అవసరం.

**భద్రాద్రి కొత్తగూడెం జనవరి 08 :** రోడ్డు ప్రమాదాలను సమర్థవంతంగా అరికట్టాలంటే రవాణా శాఖ అధికారుల చర్యలతో పాటు ప్రజల బాధ్యతాయుతమైన భాగస్వామ్యం అనివార్యమని భద్రాచలం మోటార్ వాహనాల తనిఖీ అధికారి సంగం వెంకట పుల్లయ్య అన్నారు. జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలు ఉ 2026లో భాగంగా, భద్రాచలం రవాణా శాఖ కార్యాలయంలో రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కార్యాలయానికి వివిధ సేవల నిమిత్తం వచ్చిన దరఖాస్తుదారులు, వాహనదారులు సాధారణ ప్రజలు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా నాణ్యమైన హెల్మెట్ ధరించాలని, నాలుగు చక్రాల వాహనదారులు సీట్ బెల్ట్ వినియోగం చేయాలని సూచించారు. ఉఅతివేగం, మద్యం సేవించి వాహనం నడపడం, మొబైల్ ఫోన్ వినియోగం, ట్రాఫిక్ నిబంధనల ఉల్లంఘనలు రోడ్డు ప్రమాదాలకు ప్రధాన కారణాలుగా మారుతున్నాయని స్పష్టం చేశారు. ప్రమాదం జరిగిన వెంటనే బాధితులకు సహాయం చేసే గుడ్ సమారిటన్ లను గౌరవించి, ప్రోత్సహించాల్సిన అవసరం ఉందన్నారు. రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని, ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు వస్తేనే ప్రమాదాల సంఖ్యను గణనీయంగా తగ్గించవచ్చని ఆయన పేర్కొన్నారు. ఈ అవగాహన కార్యక్రమం ప్రజల్లో రోడ్డు భద్రతపై జాగ్రత్తను పెంపొందించడంలో కీలకంగా నిలిచిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్



శివయ్య, సిబ్బంది భీముడు తదితరులు పాల్గొన్నారు. పొల్యూషన్ సర్టిఫికెట్లు, రిజిస్ట్రేషన్ నెంబర్ ప్లేట్లు, బ్లాక్ ఫిల్మ్ పై స్పెషల్ డ్రైవ్ భద్రాచలంలోని కూనవరం రోడ్డులో వాహనాల తనిఖీ కార్యక్రమం (స్పెషల్ డ్రైవ్) నిర్వహించడం జరిగింది. ఈ తనిఖీల్లో నిబంధనలకు విరుద్ధంగా ఉన్న ఒక వాహనాన్ని సీజ్ చేయడం జరిగింది. వాహనాల రిజిస్ట్రేషన్ నెంబర్ ప్లేట్లు మోటార్ వాహనాల చట్టం (మోటార్ వెహికల్ యాక్ట్ ) ప్రకారం తప్పనిసరిగా ఉండాలని, అలాగే పొల్యూషన్ సర్టిఫికెట్ లేకపోవడం, బ్లాక్ ఫిల్మ్ వినియోగం వంటి ఉల్లంఘనలపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎం.వి.ఐ. సంగం వెంకట పుల్లయ్య హెచ్చరించారు.

# రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల సింగరేణి తీవ్ర ఆర్థిక సంక్షోభం



**మంచిర్యాల, 8, జనవరి:** రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల సింగరేణి తీవ్ర ఆర్థిక సంక్షోభంలో ఉన్నదని ఏబీకేఎంఎస్ కార్యదర్శి, జేబీసీసీఐ సభ్యులు శ పి. మాధవ నాయక్ విమర్శించారు. బీఎంఎస్ భవన్‌లో సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ ముఖ్య కార్యకర్తల సమావేశం యూనియన్ కేంద్ర ఉపాధ్యక్షులు బి. రామ్ సింగ్ అధ్యక్షతన గురువారం నిర్వహించారు . ఈ సమావేశంలో ఏబీకేఎంఎస్ కార్యదర్శి, జేబీసీసీఐ సభ్యులు పి. మాధవ నాయక్ పాల్గొన్నారు . ఈ సందర్భంగా మాట్లాడుతూ, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ఇప్పటివరకు సింగరేణి సంస్థకు ఒక్క రూపాయి కూడా చెల్లించకుండా కేవలం బొగ్గు బకాయిలు 20 వేల కోట్లకు పైగా పేరుకుపోయాయని, అలాగే విద్యుత్ బకాయిలు 30 వేల కోట్లు, మొత్తం బకాయిలు ప్రస్తుతం 50 వేల కోట్లకు చేరుకోవడం అత్యంత ఆందోళనకరమైన విషయమని అన్నారు. సింగరేణిలో నిత్యావసర ఆర్థిక లావాదేవీల నిర్వహణకే తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని, ఈ ఆర్థిక సంక్షోభం కారణంగా కొత్త డంపర్లు, డోజర్లు, హాలర్లు తదితర ఆధునిక యంత్రాలను కొనుగోలు చేయలేని దుస్థితి ఏర్పడిందని , ఫలితంగా అనేక కీలక పనులను ప్రైవేటీకరణకు అప్పగించాల్సిన పరిస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు. సింగరేణిలో ఉత్పత్తి అవుతున్న బొగ్గులో 50 శాతం కంటే ఎక్కువ భాగాన్ని రాష్ట్ర ప్రభుత్వ జెన్కో సంస్థకు సరఫరా చేస్తున్నప్పటికీ, తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత కొనుగోలు చేసిన బొగ్గుకు సంబంధించిన చెల్లింపులు చేయకపోవడం వల్లే ఈ ఘోర ఆర్థిక సంక్షోభం తలెత్తిందన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం కాలంలో బొగ్గు , విద్యుత్ బకాయిలు కలిపి 26 వేల కోట్ల బకాయిలు ఉంటే, ప్రస్తుత ప్రభుత్వం కేవలం రెండు సంవత్సరాల్లోనే అదనంగా 24 వేల కోట్ల బకాయిలు పెంచి మొత్తం 50 వేల కోట్లకు చేరేలా చేసి, సింగరేణి సంస్థను తీవ్ర ఆర్థిక సంక్షోభంలోకి నెట్టిందని విమర్శించారు. ఈ పరిస్థితిని కార్మికులు, అధికారులు అందరూ సమగ్రంగా గ్రహించి, రాష్ట్ర ప్రభుత్వంపై ఐక్య పోరాటం చేయకపోతే సింగరేణి సంస్థను రక్షించడం అత్యంత కష్టసాధ్యమవుతుందని హెచ్చరించారు. ఇప్పటివరకు సింగరేణిలో పనిచేస్తున్న అధికారులకు పీఆర్పీ కూడా ఇవ్వకపోవడం శోచనీయమన్నారు. ఈ ఆర్థిక సంక్షోభం కారణంగా కార్మికులకు మెరుగైన వైద్య సౌకర్యాలు, సంక్షేమ కార్యక్రమాలు అమలు కాకపోవడమే కాకుండా, సింగరేణి ఆవిర్భవ దినోత్సవాన్ని కూడా నిర్వహించలేని పరిస్థితి నెలకొందన్నారు. ఇప్పటివరకు క్యాలెండర్లు కూడా పంపిణీ చేయకపోవడం చూస్తుంటే, సింగరేణి సంస్థను 'వెంటిలేటర్‌పై కొనసాగుతున్న' పరిస్థితిలో ఉన్నట్టుగా కార్మికులు తీవ్ర భయాందోళనకు గురవుతున్నారని తెలిపారు. ఉఈ నెల 22, 23 తేదీల్లో కేంద్ర బొగ్గు , గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి సింగరేణి సమీక్ష సమావేశం నిమిత్తం పర్యటించనున్న నేపథ్యంలో, ఆ పర్యటనను సంఘం కార్యకర్తలందరూ విజయవంతం చేయాలని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో టి.ఎస్. పవన్ కుమార్, మొగిలి పాక రవి, లీలా కృష్ణ, జి. వెంకటరెడ్డి, లట్టి జగన్మోహన్, టీవీ సూరి, టి. నరేంద్రబాబు, ఎం. శ్రీనివాస్, శైలేష్, మోహన్, ఉదయ్, ధారావత్ నాగేశ్వరరావు, కే. రాజేష్, భూపతి రాజు, వీర కుమార్, నరేష్, బాలకృష్ణ, సంగం చందర్, అలీ ప్రకాష్, ఎం. సుధాకర్, దొడ్డి నిర్మల, ఇనుపనూరి నాగేశ్వరరావు, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

## నిజమైన ఉద్యమకారులకు గుర్తింపు దక్కేలా చేస్తాం : కప్పాటి పాండురంగారెడ్డి



**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్) :** తెలంగాణ ఉద్యమకారుల సమస్యలపై అధ్యయనం చేయడానికి ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కమిటీలో ఉద్యమ నాయకుడు తెలంగాణ జాగృతి రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు కప్పాటి పాండురంగారెడ్డి సభ్యుడిగా, సారథిగా తెలంగాణ జాగృతి వ్యవస్థాపక అధ్యక్షురాలు కవిత ఎంపిక చేశారు. పార్టీ ఏర్పాటు నేపథ్యంలో ప్రజల సమస్యలను లోతుగా అధ్యయనం చేసేందుకు తెలంగాణ జాగృతి వ్యవస్థాపక అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత సుమారు 30 అంశాలతో కూడిన అధ్యయన కమిటీలను ఏర్పాటు చేశారు. ఈ క్రమంలో తెలంగాణ ఉద్యమకారుల సమస్యలపై అధ్యయనం చేయడానికి ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కమిటీలో ఉద్యమ నాయకుడు తెలంగాణ జాగృతి రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు కప్పాటి పాండురంగారెడ్డి సభ్యుడిగా, సారథిగా ఎంపిక చేశారు. ఉద్యమకారులు సంక్షేమ కమిటీకి నేతృత్వం వహించే అవకాశం వచ్చిన సందర్భంగా పాండురంగారెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో ఎంతో మంది నిస్వార్థంగా పనిచేశారని వారి త్యాగాలను, వారు పడ్డ కష్టాలను స్మరించుకుంటూ, వారికి అండగా నిలవడమే ఈ కమిటీ ప్రధాన ఉద్దేశమని, తెలంగాణ జాగృతి వ్యవస్థాపక అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఆదేశాల మేరకు దిశానిర్దేశంతో ఈ కమిటీని నియమించడం జరిగిందని పేర్కొంటూ, ??క్షేత్రస్థాయిలో ఉద్యమకారుల ప్రస్తుత ఆర్థిక, సామాజిక స్థితిగతులను అధ్యయనం, ?అనారోగ్యంతో లేదా ఆర్థిక ఇబ్బందులతో బాధపడుతున్న ఉద్యమకారులను గుర్తించడం, ?వారికి ప్రభుత్వం తరఫున ఎటువంటి సహాయ సహకారాలు అందించవచ్చో పరిశీలించి, సమగ్ర నివేదికను రూపొందించడం, ?నిజమైన ఉద్యమకారులకు తగిన గుర్తింపు దక్కేలా చూడటం కమిటీ యొక్క ముఖ్య ఉద్దేశాలని తెలిపారు.

## బంగ్లాదేశ్ లో మత దాడులను ఖండిస్తున్నాం. -కట్టెల



**యాదాద్రి భువనగిరి, జనవరి 08(క్రైమ్ మిర్రర్):** బంగ్లాదేశ్ లో గత కొన్ని సం,,రాలుగా మైనార్టీలైన హిందూ ప్రజలపైన జరుగుతున్న దాడులను ఖండిస్తున్నామని విద్యావంతుల వేదిక నాయకులు, న్యాయవాది కట్టెల లింగస్వామి పేర్కొన్నారు. ప్రపంచ వ్యాప్తంగా మైనార్టీ మత ప్రజలపైన దాడులు రోజురోజుకు పెరగడం పెరుగుతున్న మతోన్మాదానికి నిదర్శనమని ఆయన అన్నారు. జాత్యహంకార దాడులు, మత అహంకార దాడులు ప్రపంచ ప్రజల మధ్య సోదర భావాన్ని దెబ్బ తీస్తున్నాయని, మానవత్వానికి మంటలు రాజేస్తున్నాయని అన్నారు. ఆధిపత్యం కోసం మనుషులను చంపే మతం అసలు మతమే కాదని, ఏ మతం కూడా తోటి మనుషులను చంపమని చెప్పలేదని అది వారి మతానికే వ్యతిరేకమని ఆయన అన్నారు. ఏ దేశంలోనైన మతం పేరుతో, కులం పేరుతో, జాతి పేరుతో జరిగే దాడులను మానవత్వం ఉన్న ప్రజలందరూ ఖండించాల్సిందేనని అన్నారు. మతం మత్తు తలకెక్కితే అది ఉన్మాదంగా మారి, ఇలా మనుషులను హత్యలు చేయిస్తుందని అన్నారు. మానవత్వం ఉన్న ప్రతీ మనిషి కులం పేరుతో, మతం పేరుతో, జాతి పేరుతో జరుగుతున్న దాడులను ముక్తకంఠంతో ఖండించాల్సిన అవసరం నేడు ఉందన్నారు. అందులో భాగంగానే బంగ్లాదేశ్ లో మతం పేరుతో హిందూ ప్రజల పైన జరుగుతున్న దాడులను ప్రతీ ఒక్కరు ఖండించాలని ఆయన అన్నారు.

# మారుతి నగర్ లో నూతనంగా నిర్మిస్తున్న సెల్ టవర్ పనులు వెంటనే ఆపాలి

- ప్రజల ఆరోగ్యమే నాకు ముఖ్యం
- కొత్తపేట్ కార్పొరేటర్ నాయకోటి పవన్ కుమార్

**ఎల్బీనగర్ జనవరి 8,( క్రైమ్ మిర్రర్ ప్రతినిధి):** కొత్తపేట డివిజన్ మారుతి నగర్ లో నూతనంగా నిర్మిస్తున్న సెల్ టవర్ పనులను వెంటనే ఆపాలని కార్పొరేటర్ నాయకోటి పవన్ కుమార్ అధికారులను ఆదేశించారు. ప్రజలు నివసించే ప్రాంతాలలో సెల్ టవర్లు నిర్మించడం వల్ల ప్రజల ఆరోగ్యానికి హానికరమని స్థానికులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. సెల్ టవర్ వల్ల రేడియేషన్ ప్రభావాలు ఉండే అవకాశం ఉందని ముఖ్యంగా పిల్లలు, వృద్ధులు, గర్భిణీ స్త్రీల ఆరోగ్యం పై దుష్ప్రభావం పడుతుందని కార్పొరేటర్ సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువెళ్లి ప్రజల అనుమతి లేకుండా నివాస ప్రాంతంలో ఈ విధమైన సెల్ టవర్ నిర్మాణం సరికాదని వెంటనే పనులను నిలిపివేయాలని అధికారులను ఆదేశించారు. ప్రజల ఆరోగ్యమే మాకు ముఖ్యమని పవన్ కుమార్ అన్నారు. అవసరమైతే ఉన్నత అధికారులతో చర్చించి ఈ సెల్ టవర్ ను పూర్తిగా నిలిపివేసే విధంగా అన్ని చర్యలు తీసుకుంటానని మారుతి నగర్



ప్రజలకు ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో చైతన్యపురి డివిజన్ మాజీ కార్పొరేటర్ విఠల్ రెడ్డి, మాజీ అధ్యక్షులు కృష్ణమూర్తి, శ్రీనివాస్ కృష్ణ, ప్రభాకర్, కాలనీవాసులు బిజెపి నాయకులు వగ్గుల సత్యనారాయణ, వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# గాయత్రి పురం కాలనీలో కిండర్ ప్లే స్కూల్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు

- ముఖ్యఅతిథిగా పాల్గొన్న కార్పొరేటర్ నాయకోటి పవన్ కుమార్

**ఎల్బీనగర్ జనవరి 8,( క్రైమ్ మిర్రర్ ప్రతినిధి):** కొత్తపేట డివిజన్ లోని గాయత్రి పురం కాలనీలో కిండర్ ప్లే స్కూల్ యాజమాన్యం ఆధ్వర్యంలో సంక్రాంతి పండగను పురస్కరించుకొని ముగ్గుల పోటీలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కొత్తపేట డివిజన్ కార్పొరేటర్ నాయకోటి పవన్ కుమార్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పవన్ కుమార్ మాట్లాడుతూ.. భారతీయ సంస్కృతి, సాంప్రదాయాలను చిన్ననాటి నుంచే పిల్లలకు పరిచయం చేయడంలో ఇలాంటి కార్యక్రమాలు ఎంతగానో ఉపయోగపడతాయని అన్నారు. మహిళలు, పిల్లలు





ఉత్సాహంగా పాల్గొని తమ కళాత్మక ప్రతిభను ప్రదర్శించడం ఆనందకరమైన విషయం అని అన్నారు. పోటీల్లో విజయం సాధించిన వారికి బహుమతులు పంపిణీ పవన్ కుమార్ చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, బిజెపి అధ్యక్షులు మంచి రాజేష్ కుమార్, నాయకులు వగ్గుల సుందర్ నారాయణ, కాట విజయ్ గౌడ్, స్వర్ణ తదితరులు పాల్గొన్నారు.

## గాయత్రిపురం కాలనీలో కొనసాగుతున్న స్టార్మ్ వాటర్ పైప్‌లైన్ పనులను పరిశీలించిన

కొత్తపేట డివిజన్ కార్పొరేటర్ నాయకోటి పవన్ కుమార్

**ఎల్బీనగర్ జనవరి 8,( క్రైమ్ మిర్రర్ ప్రతినిధి):** కొత్తపేట డివిజన్ గాయత్రి పురం కాలనీలో కొనసాగుతున్న స్మార్ట్ వాటర్ పైప్లైన్ పనులను పరిశీలించిన కొత్తపేట డివిజన్ కార్పొరేటర్ నాయకోటి పవన్ కుమార్.పనులు త్వరితగతిన పూర్తి చేయాలని, ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, ముఖ్యంగా భద్రతా చర్యలు కచ్చితంగా పాటించి ఎలాంటి ప్రమాదాలు జరగకుండా చూడాలని అలాగే, పనుల సమయంలో బారికేడ్లు ఏర్పాటు చేయడం, హెచ్చరిక బోర్డులు పెట్టడం, రాత్రి వేళల్లో తగిన లైటింగ్ ఉండేలా చూసుకోవాలని ఆయన కాంట్రాక్టర్ కు సూచించారు.ఈ కార్యక్రమంలో కొత్తపేట డివిజన్ బిజెపి అధ్యక్షులు



మంచి రాజేష్ కుమార్, వగ్గుల సుందర్ నారాయణ, కాలనీ వాసులు విశ్వేశ్వర్ రావు తదితరులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబ సభ్యులకు ఐదువేల ఆర్థిక సహాయం అందచేత

**ఆత్మకూరు(ఎం)క్రైమ్ మిర్రర్ జనవరి 08:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం కొరటికల్ గ్రామం బుధవారం రోజున కట్టెకోల యాదయ్య అనారోగ్య కారణంగా మరణించడం జరిగింది. వారి మృతదేహానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు పూలమాలలు వేసి వారి పవిత్ర ఆత్మకు శాంతి జరగాలని కోరుకుంటూ వారి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో 5000 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కట్టెకోల సుశీల



హన్మంత్ గౌడ్, ఉప సర్పంచ్ మామిడి నర్సిరెడ్డి, ఒకటవ వార్డ్ సభ్యులు రాగటి యాదగిరి, తాజామాజీ ఎంపీపీ తండ మంగమ్మ శ్రీశైలంగౌడ్, కందటి దశరథ రెడ్డి, జోగు దేవయ్య, శ్రీరాముల భావన బుషి,ఎరుకల మల్లేశం,గొడిసెల నారాయణ, మురారి శెట్టి సురేష్, వలమాల కృష్ణ,తండా రవి,దంతూరి దేవయ్య,శ్రీరాముల లింగయ్య, కట్టెకోలా రమేష్,చామకూర నారాయణ,చిన్నం లక్ష్మయ్య, బుర్ర మల్లయ్య,తదితరులు పాల్గొన్నారు.



# సర్పంచ్ ఉప సర్పంచ్ లకు సన్మానం చేసిన రిపోర్టర్ సుక్క స్వామి

**క్రైమ్ మిర్రర్ వలిగొండ:** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని అరూర్ గ్రామ పంచాయతీ మొదటి పాలక వర్గం సమావేశంలో 12 మంది వార్డ్ సభ్యులు ప్రజల సమక్షంలో డిసిసి ఉపాధ్యక్షులు వాకిటి అనంతరెడ్డి చేతుల మీదుగా సర్పంచ్ సుక్క ముత్యాలుకి ఉప సర్పంచ్ గొడ్డేటి సత్యం యాదవ్ కు తెలంగాణ రాష్ట్ర మినిస్టర్ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి రోడ్ల భవనాల శాఖ మంత్రి,భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి,భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి సర్పంచ్ ఉప సర్పంచ్ లకు సన్మానం చేసిన ఫోటో ఫ్రేములను కట్టించి రిపోర్టర్ సుక్క స్వామి సన్మానం చేసి బహుకరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు బుర్ర నరసింహ యాదవ్ లింగయ్య మధు కరుణాకర్ రమేష్ మైపాల్ రెడ్డి వెంకటేష్ శ్రీనివాస్ అంజయ్య బాల్ రాజు కర్ర సృజన మురళి,అర్జున్ సాయి నరేష్,తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ నర్సరీని మండల కంప్యూటర్ సెంటరును సందర్శించిన ట్రైని అసిస్టెంట్ కలెక్టర్

**ఆత్మకూరు(ఎం)క్రైమ్ మిర్రర్ జనవరి 08:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం గురువారం రోజున మండల కేంద్రంలోని ఉపాధి హామీ కార్యాలయంలో కంప్యూటర్ విభాగం ఆపరేటర్ శ్రావణ్ కుమార్ ని పని వివరాలు అడిగి సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం పల్లెర్ల గ్రామ పంచాయతీలోని నర్సరీని సందర్శించి కూలీలు చేస్తున్న నర్సరీ పనులను మస్టర్లను పరిశీలించారు. వీరివెంటా ఉపాధి హామీ అడిషనల్ డిఆర్డీఓ జి సురేష్, ఎంపిఓ,ఉపాధి హామీ ఏపీఓ రమేష్, టీఏలు మల్లేష్,యాదిరెడ్డి,పంచాయతీ కార్యదర్శి,ఎఫ్ఏ గుర్రం సురేష్,గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.







# శ్రీ గోదా రంగనాథ స్వామి వారి కళ్యాణ మహోత్సవం

**క్రైమ్ మిర్రర్ వలిగొండ:** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోనివెంకటాపురం గ్రామంలో వెలిసిన ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన శ్రీ మత్స్యగిరి లక్ష్మి నరసింహస్వామి దేవస్థానం అవరణలో ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా శ్రీ గోదా రంగనాథ స్వామి వారి కళ్యాణ మహోత్సవం నిర్వహించడును.శ్రీ గోదా రంగనాథ స్వామి కళ్యాణ మహోత్సవంలో భాగంగా తేది.11.01.2026 ఆదివారం రోజు కుడారై ఉత్సవంలో భాగంగా స్వామి వారికి 108 పాత్రలలో పాయసాన్నం తయారుచేసి స్వామి వారికి నైవేద్యంగా సమర్పిస్తారు. తేది.12.01.2026 సోమవా సోమవారం రోజు స్వామి వారికి 108 కలశాలతో అభిషేకం తేది. 14.01.2026 బుధవారం రోజు ఉదయం 10.30 నిమిషాలకు శ్రీ గోదా రంగనాథ స్వామి స్వామి వారి కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా బ్రాహ్మణులచే వేద మంత్రోచరణాల నడుమ స్వామి వారి కళ్యాణ మహోత్సవం జరుపబడునని ఆలయ కార్యనిర్వహణాధికారి సల్వాద్రి మోహన్ బాబు పత్రిక ప్రకటనలో తెలిపారు.శ్రీ గోదా రంగనాథ స్వామి వారి కళ్యాణ మహోత్సవంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కళ్యాణం తిలకించి స్వామివారి తీర్థ ప్రసాదాలు స్వీకరించి స్వామి వారి కృపకు పాత్రులు కాగలరని ఆలయ ఈవో తెలిపారు.ఈ కార్యక్రమంలో అర్చకులు అలయ సిబ్బంది భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత



**క్రైమ్ మిర్రర్ వలిగొండ:** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని దాసిరెడ్డిగూడెం గ్రామానికి చెందిన కొమ్ము నరసింహ అనారోగ్యంతో మరణించారు,చాలా నిరుపేద కుటుంబం, సమాచారం తెలిసిన వెంటనే ఏ జే ఆర్ ఫౌండేషన్ అధినేత ఎలిమినేటి జంగారెడ్డి వారి కుటుంబ సభ్యులకు 5,000/ ఐదు రూపాయలు ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రాపోలు గోపి గ్రామ శాఖ అధ్యక్షులు దంతూరి నరేష్ కుమార్ కునపురి వీరస్వామి పాలోజు శంకరాచారి రాపోలు మల్లయ్య కందుల శంకరయ్య నరసింహ తదితరులు పాల్గొన్నారు.

# క్యాలెండర్ ఆవిష్కరించిన మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్



**ఆత్మకూరు(ఎం)క్రైమ్ మిర్రర్ జనవరి 08:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం పల్లెర్ల గ్రామానికి చెందిన నాయకులు గురువారం రోజున ఆలేరు మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్ హైదరాబాద్ లోని కార్యాలయానికి చెరుకుని బిక్షమయ్య గౌడ్ చేత నూతన క్యాలెండర్ ని ఆవిష్కరింపచేసారు.

# సంక్రాంతి గ్రామీణ క్రీడోత్సవాల కరపత్రాల ఆవిష్కరణ



**ఆత్మకూరు(ఎం)క్రైమ్ మిర్రర్ జనవరి 08:** ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం కూడా శివాజీ యువజన మండలి ఆధ్వర్యంలో సంక్రాంతి గ్రామీణ క్రీడోత్సవాలు నిర్వహించడం జరుగుతుంది. ఈ సంవత్సరం క్రీడోత్సవాలను కెహెచ్చర్ ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కొప్పుల హరిదీప్ రెడ్డి సౌజన్యంతో నిర్వహించడం జరుగుతుంది.గురువారం రోజున సంక్రాంతి గ్రామీణ క్రీడోత్సవాల కరపత్రాలను ఆవిష్కరించడం జరిగింది.

**పోటీలు & బహుమతులు:**

**ముగ్గుల పోటీలు:**

ప్రథమ బహుమతి 6,116/- ం చీర.ద్వితీయ బహుమతి 5116/- ం చీర.తృతీయ బహుమతి 4116/-ం చీర. **క్యారమ్ బోర్డు డబుల్స్:** ప్రథమ బహుమతి - 5116/- ద్వితీయ బహుమతి - 3116/ **క్యారమ్ సింగిల్స్:** ప్రథమ బహుమతి - 3116/- ద్వితీయ బహుమతి 2116/- **చెస్:** ప్రథమ బహుమతి 3,116/- ద్వితీయ బహుమతి 2,116/-;రసాకాసి,కుర్చీల ఆటలు తదితర వినోదాత్మక కార్యక్రమాలు పోటీల కలవు. ఈకరపత్రాల ఆవిష్కరణ కార్యక్రమంలో శివాజీ యువజన మండలి అధ్యక్షులు మజ్జిగ నరేశ్, ప్రధాన కార్యదర్శి తొండల అనిల్ కుమార్ గౌడ్, మాజీ అధ్యక్షులు కోరే మల్లేష్,సర్పంచ్ బీసు ధనలక్ష్మి చందర్ గౌడ్,మాజీ సర్పంచ్ జన్నాయికోడె నగేష్, మాజీ జడ్పీటీసీ ప్రతికంఠం పూర్ణచందర్ రాజు,బిజెపి గ్రామ శాఖ అధ్యక్షులు లోడి వెంకటయ్య,సిపిఐ కార్యదర్శి మజ్జిగ నర్సయ్య,అఖిలపక్ష నాయకులు యాస ఇంద్రారెడ్డి, రచ్చ గోవర్ధన్, కోరే బిక్షపతి, బొబ్బలి ఇంద్రారెడ్డి, సోలిపురం అరుణ,రంగ శ్రీను, ఉప్పల ముత్యాలు,వంగ శ్రీనివాస్, నాతి రాజు, మజ్జిగ రాంబాబు,పరకాల రాంబాబు,వార్డు సభ్యులు కొంగరి పుష్పలత పరుషరాములు,తవిటి శైలజ రాజు, నోముల రజిత యాదగిరి, గడ్డం సతీష్, గట్టు విశాల్, కూరెళ్ళ అనిల్ ,యువజన మండలి సభ్యులు దిగోజు శ్రీనివాస చారి, ఎండీ అజీమ్, మురారిశెట్టి వెంకన్న, కోరే అయ్యాలం,సూరారం రాము, లోడి రవి, పాశం శేఖర్, యాస శ్రీకాంత్ రెడ్డి,లోడి ప్రదీప్,కోరే గణేష్, కదిరే శివ, నాతి సాయి ప్రసాద్, కోరే ప్రశాంత్, బుషిగంపల లోకేష్, బబ్బూరి లింగం, బీసు శ్రీహరి,ఎలిమినేటి ఎలేందర్, ఎలిమినేటి నరసింహ,వీరేష్, తదితరులు పాల్గొన్నారు.

# వెనిజులపై అమెరికా సామ్రాజ్యవాద దాడిని ఖండించండి



**రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నరసింహ**

**ఆత్మకూరు(ఎం)క్రైమ్ మిర్రర్ జనవరి 08:** వెనిజులాపై అమెరికా సామ్రాజవాద కాంక్షతో ఉగ్రవాద దాడి చేయడం ఆ దేశ ప్రజల ప్రజాస్వామ్య పద్ధతిలో ఎన్నుకున్న అధ్యక్షులు నికోల మధురోను ఆయన భార్యని అక్రమంగా అరెస్టు చేయడానికి తీవ్రంగా ఖండించాలని సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నరసింహ అన్నారు.గురువారం రోజున డాక్టరు బి ఆర్ అంబేద్కరు విగ్రహం వద్ద సిపిఎం పార్టీ యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం కూరెళ్ల గ్రామంలో సిపిఎం ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేయడం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచశాంతి కాముకుడిగా గొప్పలు చెప్పుకుంటున్న డోనాల్డ్ ట్రంప్ పక్క దేశాలపై బాంబు దాడులకు పాల్పడడం సిగ్గుచేటుఅని, అమెరికా సామ్రాజ దురాక్రమణను ఖండించాలని అన్నారు.వెనిజులా చుట్టూ తన సైనిక నావికాదళాలను అమెరికా మోహరించిందని అన్నారు. స్వతంత్ర దేశాల అంతర్గత వ్యవహారాల్లో జోక్యం చేసుకోవడం, ప్రజల తీర్పును కాలా రాసే ప్రభుత్వాలను కులదోసె కుట్రలు చేయడం అమెరికా సామ్రాజ్యవాదానికి అలవాటుగా మారిందని , వెనిజులా సహజ వనరులపై కన్నేసి అమెరికా, అక్కడి ప్రజల ఆత్మ గౌరవాన్ని, స్వయం నిర్ణయ హక్కులను తుంగలో తొక్కుతూ దౌర్జన్య చర్యలకు పాల్పడుతుందని, పశ్చిమార్ధగోళంలో అమెరికా దళాల కేంద్రీకరణ, మొత్తం ప్రాంతాన్ని తన నియంత్రణలోకి తీసుకురావాలని ఉద్దేశాన్ని ట్రంపు ప్రకటించడం పొరుగు దేశాల అంతర్గత వ్యవహారాల్లో జోక్యం చేసుకోవడం అని అన్నారు. అమెరికా దురాక్రమాలను వెంటనే ముగించాలని, వెనిజులా దేశ అధ్యక్షుడు మధురో ఆయన సతీమణి సిలియను వెంటనే నిర్బంధం నుంచి విడిచి పెట్టాలని, ప్రపంచ ప్రజలకు అమెరికా సామ్రాజవాదం క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి వేముల బిక్షం,గ్రామ కార్యదర్శి తుమ్మలగూడెం యాదయ్య,సిపిఎం సీనియర్ నాయకులు భాష బోయిన రాములు,మరిపెల్లి మల్లయ్య, భాషబోయిన బుగ్గయ్య,బండ బీరయ్య,అంబోజు వెంకటయ్య, బండ శివయ్య,వేముల రాజమ్మ, బండ మల్లమ్మ, తదితరులు పాల్గొన్నారు.



## బ్రహ్మకుమారి మెడిటేషన్ సెంటర్ క్యాలెండర్ ఆవిష్కరణ

**చౌటుప్పల్.జనవరి 08. క్రైమ్ మిర్రర్:** చౌటుప్పల్ పురపాలక కేంద్రంలోని బ్రహ్మకుమారి మెడిటేషన్ సెంటర్ స్వర్ణలత అక్కయ్య ఆధ్వర్యంలో 2026 నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణను గురువారం మున్సిపల్ కమిషనర్ జి.వెంకట్రామిరెడ్డి చేతుల మీదుగా ఆవిష్కరించి వారికి నూతన సంవత్సర క్యాలెండర్ అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.అనంతరం మున్సిపల్ కార్మికులకు, వ్యాపారస్తులకు నూతన సంవత్సర క్యాలెండర్ ను అందజేశారు. ఈ కార్యక్రమంలో లక్ష్మణ్ స్వర్ణలత, సూర్యనారాయణ, సత్యనారాయణ, ముత్యాలు, వసంతరావు, బ్రహ్మకుమారి సంస్థ విద్యార్థులు పాల్గొన్నారు.

## స్వామి వివేకానంద జయంతి సందర్భంగా విగ్రహావిష్కరణకు ఆహ్వానం

- వివేకానంద ఆశయాలను అమలు చేసే దిశగా అందరూ సమిష్టిగా కృషి చేయాలి
- బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు

**కూకట్ పల్లి, జనవరి 08 (క్రైమ్ మిర్రర్) :** ఈనెల 12వ తేదీన స్వామి వివేకానంద జయంతి సందర్భంగా మోతి నగర్‌లో నిర్వహించనున్న స్వామి వివేకానంద విగ్రహావిష్కరణ కార్యక్రమంలో పాల్గొనవలసిందిగా కోరుతూ బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు ని, మూసాపేట్ డివిజన్ అధ్యక్షుడు ఎర్ర స్వామి నాయకత్వంలో మూసాపేట్ డివిజన్ నాయకులతో కలిసివచ్చి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మూసాపేట్ డివిజన్ నాయకులు, మోతి నగర్ డివిజన్ నాయకులు నూతన సంవత్సరం సందర్భంగా వడ్డేపల్లి రాజేశ్వరరావు కి హృదయపూర్వక నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం వడ్డేపల్లి రాజేశ్వరరావు మాట్లాడుతూ స్వామి వివేకానంద విగ్రహావిష్కరణ కార్యక్రమంలో తాను కచ్చితంగా పాల్గొంటానని, స్వామి వివేకానంద ఆశయాలు, భావజాలాన్ని సమాజంలో అమలు చేసే దిశగా అందరం సమిష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా కార్యక్రమంలో హాజరైన ప్రతి ఒక్కరికీ ఆయన నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.



# దృష్టిలోపం గల వారి కోసం శ్రవణ గ్రంథలయం ప్రారంభం

- రాష్ట్రంలోనే జిల్లాలో మొట్టమొదటి గ్రంథలయం
- సంగారెడ్డి జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య
- అంధులు సౌండ్ లైబ్రరీని సద్వినియోగం చేసుకోవాలి
- శాసనసభ్యులు చింతా ప్రభాకర్



**సంగారెడ్డి, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి జనవరి 08:** దృష్టిలోపం గల వారికి సాంకేతిక పరిజ్ఞానం ద్వారా విద్య, సమాచారం సులభంగా అందుబాటులోకి తీసుకురావాలనే లక్ష్యంతో సంగారెడ్డి జిల్లాలో అంధుల శ్రవణ గ్రంథలయం ఏర్పాటు చేసినట్లు జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య తెలిపారు. మహిళా శిశు, వికలాంగుల సంక్షమ శాఖ ఆధ్వర్యంలో జిల్లా గ్రంథలయంలో గురువారం అంధుల శ్రవణ గ్రంథలయాన్ని జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య, శాసనసభ్యులు చింతా ప్రభాకర్, జిల్లా గ్రంథలయ సంస్థ చైర్మన్ అంజయ్యలతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. ఈ సౌండ్ లైబ్రరీ ద్వారా దృష్టిలోపం గల వారు కంప్యూటర్ వినియోగం, పుస్తక పఠనం, ఇంటర్నెట్ బ్రౌజింగ్ వంటి కార్యకలాపాలను స్వయంగా నిర్వహించగలరని తెలిపారు. ప్రత్యేక సాఫ్ట్‌వేర్ సహాయంతో కంప్యూటర్‌ను పూర్తి స్థాయిలో ఆపరేట్ చేయడం, చదువు, అభ్యాసం, డాక్యుమెంట్ల వినియోగం వంటి పనులు సులభంగా చేసుకోవచ్చని పేర్కొన్నారు. ఈ లైబ్రరీలో భారతీయ భాషల స్కాన్ అండ్ రీడ్ సౌకర్యం అందుబాటులో ఉందని తెలిపారు. దీని ద్వారా విజువల్లీ ఛాలెంజ్డ్ విద్యార్థులు ముద్రిత పుస్తకాలను నేరుగా స్కాన్ చేసి చదవగలరని చెప్పారు. ఆఫ్‌లైన్‌తో పాటు గూగుల్ ఏఐ ఆధారిత ఆన్‌లైన్ విధానాలు కూడా అందుబాటులో ఉన్నాయని వివరించారు. దృష్టిలోపం గల వారి వినియోగానికి అనుగుణంగా 10 ఏంజెల్ ప్లేయర్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. వీటి ద్వారా స్కాన్ చేసిన పుస్తకాలు, ఎడిటబుల్ ఫైళ్లు, పీడీఎఫ్ ఫార్మాట్లో ఉన్న పుస్తకాలను కాపీ చేసి వినియోగించుకోవచ్చని, కంప్యూటర్ అవసరం లేకుండానే తెలుగు, హిందీతో తదితర భారతీయ భాషల పుస్తకాలను ఆడియో రూపంలో వినే సౌకర్యం ఉందని, భారతీయ యాసతో స్పష్టంగా చదివే విధానం ఈ లైబ్రరీ ప్రత్యేక ఆకర్షణగా ఉందన్నారు. అలాగే బ్రెయిలీ ప్రింటింగ్ సదుపాయం కూడా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఇంగ్లీష్ లేదా తెలుగు భాషల్లో ఉన్న పుస్తకాలను బ్రెయిలీ లిపిలోకి మార్చి ముద్రించడం ద్వారా దృష్టిలోపం గల వారు బ్రెయిలీ లిపి ద్వారా పుస్తకాలను చదవగలరని వివరించారు. ఈ సౌండ్ లైబ్రరీ దృష్టిలోపం గల విద్యార్థుల విద్యా పురోగతి, స్వావలంబనకు తోడ్పడటంతో పాటు ఆధునిక సాంకేతికతను వారికి మరింత దగ్గర చేస్తుందని కలెక్టర్ తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని సూచించారు. శాసన సభ్యులు చింతా ప్రభాకర్ మాట్లాడుతూ.. ఎక్కడా లేని విధంగా దృష్టిలోపం గల వారి కోసం జిల్లాలో శ్రవణ గ్రంథలయం ఏర్పాటు చేయడం సంతోషకరమన్నారు. దివ్యాంగులు ఈ సౌకర్యాలను పూర్తి స్థాయిలో వినియోగించుకోవాలని సూచించారు. జిల్లా గ్రంథలయ సంస్థ చైర్మన్ అంజయ్య మాట్లాడుతూ.. ప్రభుత్వ ఆలోచన మేరకు ఈ సౌండ్ లైబ్రరీని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. సద్వినియోగం చేసుకున్నప్పుడే దీని సార్థకత ఉంటుందని పేర్కొన్నారు. ప్రభుత్వ సహకారంతో దివ్యాంగులు మరింత ముందుకు సాగాలని ఆకాంక్షించారు. అంతకు ముందు లూయిస్ బ్రెయిలీ 217వ జయంతి వేడుకలు నిర్వహించి, ప్రత్యేక క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా శిశు, వికలాంగుల సంక్షమ శాఖ అధికారి లలిత కుమారి, జిల్లా గ్రంథలయ కార్యదర్శి వసుంధర, పంచాయతీ రాజ్ శాఖ డీఈ దీపక్, వివిధ దివ్యాంగుల సంఘాల ప్రతినిధులు, డీడబ్ల్యూఓ కార్యాలయ అధికారులు, సిబ్బంది, దివ్యాంగులు తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలల్లో విద్యార్థులకు వైద్య పరీక్షలు





**చౌటుప్పల్.జనవరి 08. క్రైమ్ మిర్రర్ :** విద్యార్థులు ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని చౌటుప్పల్ మండల వైద్యాధికారి డాక్టర్ సిహెచ్ కాటమరాజు అన్నారు. గురువారం జిల్లా కలెక్టర్, డీఎంహెచ్ఓ ఆదేశానుసారం చౌటుప్పల్ మండల కేంద్రంలో ఉన్నటువంటి అన్ని ప్రభుత్వ రెసిడెన్షియల్ స్కూల్స్, కాలేజీలలో విద్యార్థులకు ఉచిత వైద్య శిబిరాన్ని మండల వైద్యాధికారి కాటంరాజు ఆధ్వర్యంలో నిర్వహించారు.ఇందులో భాగంగా తూప్రాన్ పేట గ్రామ పరిధిలోని ఎంజేపీటీ బాలికల,బాలుర పాఠశాల కళాశాలల్లో, రెసిడెన్షియల్ బాలికల పాఠశాల కళాశాలలో , చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని కేజీబీవీ, ఆదర్శ పాఠశాల బాలికల హాస్టల్, అంకిరెడ్డిగూడెం గ్రామ పరిధిలోని మైనార్టీ గురుకుల పాఠశాల కళాశాలలో ,చౌటుప్పల్ లోని రెసిడెన్షియల్ బాలికల పాఠశాల కళాశాలలో, నేలపట్లలోని ఎస్సీ బాలుర వసతిగృహం లలోని విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించినట్లు మండల వైద్యాధికారి తెలిపారు.వైద్య శిబిరాలు నిర్వహించిన చోట విద్యార్థుల ఆరోగ్య సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సమస్యలు గుర్తించిన విద్యార్థులకు ఉచితంగా మందులు పంపిణీ చేసి , విద్యార్థులు ఆరోగ్యం పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలను తెలియజేశారు. అలాగే విద్యార్థులకు సీజనల్ వ్యాధులు ప్రబలకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను విద్యార్థులకు తెలిపారు. విద్యార్థులకు వ్యక్తిగత పరిశుభ్రత పట్ల అవగాహన కల్పించి పౌష్టికాహారం తీసుకోవాలని వారికి సూచించారు.సీజనల్ వ్యాధులు సోకకుండా ఎప్పటికప్పుడు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సిబ్బందికి సూచించారు.ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి సిహెచ్ కాటమరాజు, డాక్టర్ శివకుమార్,డాక్టర్ నరేష్, డాక్టర్ సౌజన్య, డాక్టర్ అనిత, మనోహర్, సిహెచ్ ఓలు ప్రణతి,పారిజాత, రజిత,జ్యోతి, పి.హెచ్.ఎన్ లు ఎం శశికళ, ఎంఎల్ హెచ్పీలు సత్యనారాయణ, పారిజాత, హెచ్ఈఓ శశికళ, ఝాన్సీ, ఆశా సిబ్బంది సిహెచ్ స్వాతి తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ నిర్మాణదారులకూ సహకరిస్తున్నా టౌన్ ప్లానింగ్ అధికారి బాల శ్రీనివాసరావు పై చర్యలు తీసుకోవాలని మల్కాజిగిరి జెడ్ సి కి ఫిర్యాదు





క్రైమ్ మిర్రర్, మల్కాజిగిరి: కోర్టు ఆదేశాలను కూడా లెక్కచేయకుండ అక్రమ నిర్మాణదారులకే సహకరిస్తున్నా మల్కాజిగిరి టౌన్ ప్లానింగ్ అధికారి బాల శ్రీనివాసరావు పై చర్యలు తీసుకొని, ఆక్రమణకు గురవుతున్న బావి స్థలాన్ని కాపాడాలని కోరుతూ విమల దేవి నగర్ కాలనీ వాసులు మల్కాజిగిరి జోనల్ కమిషనర్ సంచిత్ గంగ్వార్ కి వినతి పత్రం అందజేసి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా కాలనీ వాసులు సాయి సుజిత్, కార్తీక్. మాట్లాడుతూ మల్కాజిగిరి సర్కిల్ పరిధిలోని విమలాదేవి నగర్ లో ఎన్నో ఏళ్ల నుంచి ఉన్న బావి స్థలం అన్యాక్రాంతం కాకుండా కాపాడాలని, అక్రమ మార్గంలో అనుమతులు పొంది బావి స్థలాన్ని అక్రమంగా ఆక్రమించి, అందులో బహుళ అంతస్తుల భవనం నిర్మించేందుకు కొందరు ప్రయత్నిస్తున్నారని తెలిపారు. బాయి స్థలం లో నిర్మాణాలు చేపడుతుండడంతో తాము అడ్డుకునేందుకు ఎన్ని విధాల ప్రయత్నించిన సంబంధించిన అధికారులు మాత్రం చర్యలు తీసుకోకుండా ఆక్రమణదారులకే సహకరిస్తున్నారని విమర్శించారు. ఎన్నో ఏళ్ళు గా కాలనీ ప్రజలకు అందుబాటులో ఉన్న స్థలం ను అక్రమ మార్గం లో అనుమతులు పొంది కబ్జా చేసేందుకు ప్రయత్నిస్తున్నా వారి పై చర్యలు తీసుకోవాలని కోర్టు కూడ ఆశ్రయించినట్టు తెలిపారు. కోర్టు తమకు అనుకూలంగా తీర్పు ఇచ్చిన అధికారులు మాత్రం కబ్జా దారులకు వత్తాసు పలుకుతున్నారని విమర్శించారు. సికింద్రాబాద్ జోనల్ కమిషనర్ ఆక్రమణదారులకు పరోక్షంగా సహకరిస్తున్నారని, అతని అండదండలతోనే సదరునిర్మాణదారులు భావిస్తాలని యదేచ్ఛగా ఆక్రమించి నిర్మాణ పనులు ప్రారంభించారని జోనల్ కమీషనర్ కి వివరించారు. స్థానిక టౌన్ ప్లానింగ్ అధికారి బాల శ్రీనివాసరావు కోర్టు ఆదేశాలను కూడా లెక్కచేయకుండా అక్రమ నిర్మాణదారులకే సహకరిస్తున్నారని జోనల్ కమిషనర్కు కి ఫిర్యాదు చేశాము అన్నారు. సమస్య పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటానని జెడ్ సి హామీ ఇచ్చారుఅని తెలిపారు.

## దిర్శనపల్లి లో ఎంపిడిఓ ఆకస్మిక తనిఖీ



నూతనకల్ (క్రైమ్ మిర్రర్): నూతనకల్ మండల పరిధిలోని దిర్శనపెల్లి గ్రామంలో గ్రామపంచాయతీ, నర్సరీ, అంగన్వాడి కేంద్రాలను ఎంపీడీవో సునీత గురువారం ఆకస్మికంగా పరిశీలించారు. గ్రామపంచాయతీ లోని రికార్డులను హాజరు రిజిస్టర్ లను పరిశీలించారు. నర్సరీలో మొక్కల పెంపకానికి ఉన్న మట్టిని జల్లెడ పట్టాలని, తొందరగా బ్యాగులల్లో నింపాలని ఆదేశించారు. అనంతరం నిర్మాణంలో ఉన్న అంగన్వాడి కేంద్ర భవనాన్ని పరిశీలించారు. తొందరగా భవన నిర్మాణం పూర్తి చేసి అందుబాటులోకి తేవాలని అన్నారు. ఈనాటి కార్యక్రమంలో సర్పంచ్ పాండవుల లింగయ్య, పంచాయితీ కార్యదర్శి శ్రుతి, గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## రహదారి బాగు చేయించిన సర్పంచ్ కు ఘన సన్మానం



నూతనకల్ ( క్రైమ్ మిర్రర్):నూతనకల్ మండల కేంద్రం నుండి చిల్పకుంట్ల సంగెం వరకు ఉన్న ఆర్ అండ్ బి రహదారి శిధిలావస్థలో ఉండి గుంతల మయంగా మారింది. ప్రజల ఇబ్బందులను తెలుసుకొన్న చిల్పకుంట్ల గ్రామ సర్పంచ్ అంజ పెల్లి నరసమ్మ లక్ష్మయ్య తన సొంత ఖర్చుతో రహదారిపై ఉన్న గుంతలలో డస్ట్ పోయించి చదును చేయించారు. రోడ్డును బాగు చేయించిన సర్పంచుకు గురువారం వెంకేపల్లి సంగెం చిల్పకుంట్ల ఆటో డ్రైవర్స్ సంయుక్తంగా ఘన సన్మానం చేశారు. గతం లో రహదారి మొత్తం గుంతలు ఉండడం తో ఆటోలు తరుచూ రిపేర్ కి వచ్చి ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొన్నామని అన్నారు.సమస్యను పరిష్కరించటం పట్ల సంతోషాన్ని వ్యక్తపరిచారు.

## బస్తి బాట లో విద్యుత్ అధికారుల పర్యటన

- సమస్యలపై అధికారులకు స్థానిక ప్రజల వినతిపత్రం
- సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తామన్న అధికారులు

కూకట్ పల్లి, జనవరి 08 (క్రైమ్ మిర్రర్) : కూకట్ పల్లి నియోజకవర్గం, మూసాపేట్ డివిజన్ ప్రగతి నగర్ లో ప్రగతి నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బస్తీ బాటలో భాగంగా విద్యుత్ అధికారులు డిఈ, ఏడి, ఏఈ గురువారం పర్యటించారు. ఇందులో భాగంగా ప్రగతి నగర్ లో ప్రజలు ఎదుర్కొంటున్న విద్యుత్ సమస్యలపై అధికారులకు వివరించారు. కొత్త వీధి స్తంభాలు, కొత్త ట్రాన్స్ఫార్మర్ కొరకు వినతి పత్రం అందించారు. ఈ యొక్క కార్యక్రమంలో వెల్ఫేర్ అధ్యక్షులు భూమల అశోక్, ప్రధాన కార్యదర్శి జిట్టా సునీల్ కుమార్ యాదవ్, సభ్యులు ప్రభాకర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



## స్థానిక సమస్యలపై పాదయాత్ర నిర్వహించిన కార్పొరేటర్ కొలుకుల జగన్...



కుత్బుల్లాపూర్, జనవరి 08 (క్రైమ్ మిర్రర్) : జగద్గిరిగుట్ట డివిజన్ పరిధిలోని గురువారం సోమయ్య నగర్ అంబేద్కర్ మార్గ్ సీ సీ రోడ్స్, యు జి డి సమస్యలపై డివిజన్ స్థానిక కార్పొరేటర్ కొలుకుల జగన్ పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానికులు పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకువచ్చారు. అనంతరం కార్పొరేటర్ మాట్లాడుతూ సమస్యల పరిష్కారం కోసం తను కృషి చేస్తానని హామీ ఇచ్చారు. సీ సీ రోడ్ల పనులను అతి త్వరలో పూర్తి చేస్తామని చెప్పారు ఈ కార్యక్రమంలో గణేష్, యాదగిరి, సతీష్, దుర్గేష్, రాములు, సునీల్ రెడ్డి, నరేష్, రాజు, బస్తీ వాసులు పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబానికి ఆర్థిక సహాయం

నూతనకల్ (క్రైమ్ మిర్రర్):మండల పరిధిలోని వెంకేపల్లి గ్రామానికి చెందిన మాతంగి బాలమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. నిరుపేద కుటుంబానికి ఆసరాగా సైరెడ్డి వెంకట్ రెడ్డి, సైరెడ్డి అనిల్ రెడ్డి ,సైరెడ్డి సునీల్ రెడ్డిలు 5000 ఆర్థిక సహాయం .పాల్వాయి కార్తీక్ 50 కేజీల బియ్యం ఆర్థిక సహాయం అందించారు.ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు తోనుకునూరి సైదులు గౌడ్ ,పాల్వాయి పర్వరాములు,మిర్యాల యల్లయ్య,మిర్యాల చిరంజీవి,పాల్వాయి లింగయ్య గణేష్ తదితరులు పాల్గొన్నారు.



## జీవనాధారం ఉంటే సంబరం...సంబరం అంటే పండుగ

- ప్రతి ఒక్క మహిళ స్వశక్తితో ఎదగాలి
- అవని స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకురాలు శిరీష సత్తూర్



కూకట్ పల్లి, జనవరి 08 (క్రైమ్ మిర్రర్) : మహిళలందరూ స్వశక్తితో ఎదుగుతూ రాజకీయ రంగంలో ముందుండాలని అవని స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకురాలు శిరీష సత్తూర్ అన్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గం, ఆల్విన్ కాలనీ డివిజన్ ఆల్విన్ కాలనీ లో నివసించే శివలీల అనే పేదింటి ఆడ బిడ్డకు పూల వ్యాపారం చేసుకుని కొత్త జీవితాన్ని ప్రారంభించేందుకు అవని స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకురాలు శిరీష సత్తూర్ సంక్రాంతి పండుగ సందర్భంగా రూ.5000 వేల రూపాయల చెక్కులను శివలీలకు అందించారు. ఈ సందర్భంగా అవని స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకురాలు శిరీష సత్తూర్ మాట్లాడుతూ ప్రతి ఒక్క మహిళ చిరు వ్యాపారమైనా చేసుకుంటూ తమ స్వశక్తి తో ముందుకెళ్లాలని కోరారు. మహిళల కోసం తాము ఎల్లప్పుడూ తోడుగా ఉంటామని తెలిపారు.

## డీటీఎఫ్ క్యాలెండర్ డైరీ ఆవిష్కరణ

నూతనకల్ (క్రైమ్ మిర్రర్): నూతనకల్ మండల కేంద్రంలో గురువారం డెమొక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ 2026 డైరీ క్యాలెండర్ ను మండల విద్యాధికారి రాముల నాయక్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయ సమస్యలపై డిటిఎఫ్ అనేక కార్యక్రమాలు నిర్వహిస్తుందని కొనియాడారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు ఇరుగు యాదగిరి ప్రధాన కార్యదర్శి దామల్ల వెంకన్న రాష్ట్ర కౌన్సిలర్ బయ్య దేవేందర్ , ఆడిట్ కన్వీనర్ జలగం అబ్రహం, ఉపాధ్యక్షులు పి నరసింహ చారి కార్యదర్శులు ఎస్ కే సైదులు వి సైదులు జిల్లా కౌన్సిలర్ వి.జయమ్మ ఉపాధ్యాయులు సిరి చందన ,సౌనయ్య, రేణుక తదితరులు పాల్గొన్నారు.



# పెన్షనర్ల సమస్యలపై నేడు జిల్లా సదస్సు

**ఖమ్మం(క్రైమ్ మిర్రర్ )జనవరి 9:** జాతీయ పెన్షనర్స్ దేను పురస్కరించుకుని నగరంలోని స్వర్ణభారతి కళ్యాణమండపంలో గురువారం రిటైర్డ్ ఉద్యోగుల జిల్లా స్థాయి సదస్సు నిర్వహించనున్నారు. ఈ సదస్సును విజయవంతం చేయడంపై బుధవారం జిల్లా కార్యవర్గ సమావేశం ఎం. సుబ్బయ్య అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్లూరి వేణు మాట్లాడుతూ, రిటైర్డ్ ఉద్యోగులు ఉద్యోగ కాలంలో దాచుకున్న డబ్బులు, ఇతర ఆర్థిక ప్రయోజనాలు ఇప్పటికీ అందక తీవ్ర మానసిక వేదనకు గురవుతున్నారని తెలిపారు. కొందరు పెన్షనర్లు ఆర్థిక ఇబ్బందులతో ఆరోగ్య సమస్యలు ఎదుర్కొంటూ ప్రాణాలు కోల్పోయిన సందర్భాలు కూడా ఉన్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నిసార్లు ఆందోళనలు, వినతిపత్రాలు ఇచ్చినా రాష్ట్ర ప్రభుత్వం కొంతకాలం వేచి ఉండాలని మాత్రమే సూచిస్తోందని అన్నారు. ఈ పరిస్థితుల్లో పెన్షనర్లు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలను సమగ్రంగా చర్చించి భవిష్యత్ కార్యాచరణ రూపొందించడమే ఈ సదస్సు లక్ష్యమని తాళ్లూరి వేణు తెలిపారు. పెన్షన్ల బకాయిలు, ఇతర రిటైర్మెంట్ బెనిఫిట్స్ తక్షణమే విడుదల చేయాలన్న డిమాండ్లు ఈ సదస్సులో ప్రధానంగా ప్రస్తావించనున్నట్లు చెప్పారు. ఈ సదస్సులో జిల్లా మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, నగర మేయర్




పునుకొల్లు నీరజ, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, మున్సిపల్ కమిషనర్ అభిషేక్ అగస్త్య, టీచర్స్ ఎమ్మెల్సీ పింగిలి శ్రీపాల్ రెడ్డి, టీజీవో అధ్యక్షులు ఏలూరి శ్రీనివాసరావు,జిల్లా ట్రెజరీ అధికారి వై. శ్రీనివాస్ రెడ్డి, జిల్లా విద్యాశాఖ అధికారి చైతన్య జై, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ డి. రామారావు, ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ ఎం. నరేందర్, డాక్టర్ ఎం. నారాయణమూర్తి, ఖమ్మం ఎస్టీఓ మోదుగు వేలాద్రి,అస్రశీ జిల్లా అధ్యక్షులు గుంటుపల్లి శ్రీనివాసరావు తదితరులు పాల్గొననున్నారు. జిల్లాలోని రిటైర్డ్ ఉద్యోగులంతా పెద్ద సంఖ్యలో హాజరై సదస్సును విజయవంతం చేయాలని జిల్లా అధ్యక్షుడు ఎం. సుబ్బయ్య, ప్రధాన కార్యదర్శి తాళ్లూరి వేణు విజ్ఞప్తి చేశారు.

# గ్రామంలో పరిశుభ్రత కార్యక్రమం చేపట్టిన సర్పంచ్

సామ సరస్వతి రాంరెడ్డి

**క్రైమ్ మిర్రర్ వలిగొండ:**యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని ముద్దాపురం గ్రామపంచాయతీ పరిధిలోని గ్రామంలో ఉన్న చెత్తను గ్రామ సర్పంచ్ సామ సరస్వతి రాంరెడ్డి ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ సిబ్బందితో గురువారం గ్రామంలోని పలు కాలనీలలో పరిశుభ్రత కార్యక్రమం చేపట్టారు.అనంతరం సర్పంచ్ మాట్లాడుతూ గ్రామ ప్రజలు చెత్తను గ్రామపంచాయతీకి సంబంధించిన వాహనంలో వేయాలని గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవాలని గ్రామ ప్రజలు గ్రామ పరిశుభ్రతలో భాగంగా నూతన పాలకవర్గానికి ప్రజలుసహకరించాలని గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచుకున్నప్పుడే గ్రామం అభివృద్ధి జరుగుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బడక శ్రీనివాస్,సెక్రెటరీ



లాలయ్య గూడూరు సుగుణమ్మ యాదిరెడ్డి,వాకిటి మంజుల,మచ్చేందర్ రెడ్డి,శ్యామల చైతన్య నాగిరెడ్డి,సోలిపురం బుచ్చిరెడ్డి, సామరాజేందర్ రెడ్డి బత్తుల బిక్షపతి, వాకిటి కొండల్ రెడ్డి, నర్సిరెడ్డి,గ్రామపంచాయతీ సిబ్బంది ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# అట్టహాసంగా ప్రారంభమైన జాస్ టాలెంటో ఫీయోస్టా

- ఉత్సహంగా పాల్గొన్న విద్యార్థులు
- విద్యార్థుల శక్తి నైపుణ్యాలను ప్రదర్శించే వేదిక అయిన జాస్ టాలెంట్ ఫియోస్టా
- పెసిడెన్సి గ్రూప్ ఆఫ్ స్కూల్ చైర్ పర్సన్ తీగల జయలక్ష్మ



**భువనగిరి,జనవరి 08 (క్రైమ్ మిర్రర్):** నర్సరీ నుంచి హైస్కూల్ వరకు విద్యార్థుల ప్రత్యేక ప్రతిభలను వెలికితీసేలా 'జాస్ టాలెంటో ఫియెస్టా సుమంగళి ఫంక్షన్ హాల్ గురువారం రోజున అట్టహాసంగా ప్రారంభమయ్యాయి .ఈ సందర్భంగా ప్రెసిడెన్సీ గ్రూప్ ఆఫ్ స్కూల్ చైర్మన్ తీగల జయలక్ష్మ మాట్లాడుతూ కళలు, విజ్ఞానం, సాంస్కృతిక కార్యక్రమాలు, సృజనాత్మకత, ఆలోచనా శక్తి వంటి నైపుణ్యాలను ప్రదర్శించే అవకాశం ఉన్నదని.విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభలను వెలుగొందించి, వారి ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించేందుకు ఈ వినూత్న కార్యక్రమాన్ని చేపట్టామని తెలిపారు. ఈ కార్యక్రమానికి విద్యార్థుల తల్లిదండ్రులు, ప్రముఖులు విచ్చేసి తిలకించారు. సుమారు 1200 మంది విద్యార్థులు పాల్గొన్నారని తెలిపారు.

# విశాల భారతి పాఠశాలలో సంక్రాంతి ముగ్గుల పోటీలు

**చౌటుప్పల్. జనవరి 08. క్రైమ్ మిర్రర్ :** చౌటుప్పల్ పట్టణంలోని శ్రీగాయత్రి ఎడ్యుకేషనల్ ఇన్స్టిట్యూషన్స్ ఆధ్వర్యంలో గురువారం విశాల భారతి హై స్కూల్ లో ముందస్తుగా సంక్రాంతి ముగ్గుల పోటీ ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ముగ్గుల పోటీలలో పాఠశాలలోని తల్లిదండ్రులు పాల్గొన్నారు. విద్యార్థుల మాతృమూర్తులు అందమైన రంగవల్లులను రకరకాలైన రంగులతో వేసి వారిలోని సృజనాత్మకతను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ వీసం చైతన్య క్రాంతి వర్ధన్ రెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు కోడెల ఆంజనేయులు, పాఠశాల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.





# రహదారి భద్రతపై యాదగిరిగుట్ట డిపోలో అవగాహన సదస్సు

**ఆత్మకూరు(ఎం)క్రైమ్ మిర్రర్ జనవరి 08:**యాదాద్రి భువనగిరి జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ మరియు జిల్లా ట్రాన్స్పోర్ట్ శాఖ సంయుక్త ఆధ్వర్యంలో యాదగిరిగుట్ట ఆర్. టి. సి. డిపోలోని బస్సు డ్రైవర్లు, ఇతరులకు రహదారి భద్రతపై అవగాహన సదస్సు నిర్వహించారు.కార్యక్రమములో మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ ప్రణీత్ రెడ్డి, న్యాయ సహాయ న్యాయవాదులు సాయి శ్రీనివాస్, నాగరాజులు,డిపో మేనేజర్ మురళీ కృష్ణలు డ్రైవర్లకు మోటార్ వెహికల్ చట్టాలు, నిబంధనలు,ప్రమాద భీమా నష్ట పరిహారం అంశాలపై అవగాహన పరచి రోడ్డు భద్రత నియమాలు తప్పని సరిగా పాటించాలని ప్రయాణికులను తమ గమ్యాలకు క్షమంగా చేర్చే బాధ్యత తమపై ఉన్నదని తెలిపి,రహదారి భద్రత ప్రమాణాన్ని అందరితో చేయించారు.ఈ కార్యక్రమంలో యాదగిరిగుట్ట పాత,కొత్త బస్టాండుల దగ్గర,కూడలిలో ద్విచక్ర వాహనదారులకు అవగాహన కరపత్రాలు అందించి, ప్లకార్డులు ప్రదర్శించారు.ఈ కార్యక్రమంలో పి. ఎల్. వి కె శ్రీశైలం, ట్రాఫిక్ కానిస్టేబుల్స్, వాహన చోదకులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీగిరి సుధాకర్ జన్మదిన వేడుకలు

**కూకట్ పల్లి, జనవరి 08 (క్రైమ్ మిర్రర్) :** తెలంగాణ ఉద్యమకారులు, ప్రముఖ రాజకీయ, వ్యాపారవేత్త శ్రీగిరి సుధాకర్ రావు పుట్టినరోజును పురస్కరించుకొని అభిమానులు, శ్రేయోభిలాషులు, నాయకులు, కాలనీ వాసుల సమక్షంలో పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. సుధాకర్ రావు పుట్టినరోజు సందర్భంగా వికారాబాద్ నియోజకవర్గ శాసనసభ్యులు, తెలంగాణ రాష్ట్ర స్పీకర్ గడ్డం ప్రసాద్, శేర్లింగంపల్లి నియోజకవర్గం శాసనసభ్యులు అరికెపూడి గాంధీలను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు శుభాకాంక్షలు తెలియజేస్తూ మిఠాయిలు తినిపించుకున్నారు. అనంతరం తెలంగాణ రాష్ట్ర స్పీకర్ గడ్డం ప్రసాద్, శేర్లింగంపల్లి నియోజకవర్గం శాసనసభ్యులు అరికెపూడి గాంధీ మాట్లాడుతూ రాజకీయంగానూ, వ్యాపార రంగంలో దినదిన అభివృద్ధి చెందుతూ పలువురికి ఉద్యోగ అవకాశాలు కల్పించడం ఆనందదాయకమని అన్నారు. అలాగే నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో తులతూగాలని వారు ఆశాభావం వ్యక్తం చేశారు.





# సిఎంఆర్ఎఫ్ పథకం పేద ప్రజల జీవితాలలో వెలుగులు నింపుతుంది

## ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి



**భువనగిరి, జనవరి 08(క్రైమ్ మిర్రర్):** యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పట్టణ 23వ వార్డు ఇందిరానగర్ లో బర్రె హేమలత గంగారం శరత్ కుమార్ అనారోగ్యానికి గురై వైద్యం కోసం ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స చేసుకోవడం కోసం ఎక్కువ మొత్తంలో వైద్య ఖర్చులు పెట్టుకున్న వారికి తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి సహాయ నిధి కోసం స్థానిక మాజీ కౌన్సిలర్ పడిగెల రేణుక ప్రదీప్ ఆధ్వర్యంలో దరఖాస్తు చేసుకున్న వారికి గురువారం భువనగిరి ఎమ్మెల్యే క్యాంపు కార్యంలో స్థానిక శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి చేతుల మీదుగా సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేయడం జరిగింది. ఈసందర్భంగా శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ అనుకోకుండా ప్రమాదాల గురై మెరుగైన వైద్యం కోసం ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స చేసుకొని వైద్యం కోసం ఎక్కువ మొత్తంలో ఖర్చులు చేసుకున్న వాళ్ల కుటుంబాలు ఆర్థికంగా నష్టపోకుండా ఆర్థిక భరోసా కల్పించాలని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి సహాయ నిధి సిఎంఆర్ఎఫ్ పథకం పేద ప్రజల జీవితాలలో ఎంతో వెలుగును నింపుతుందని అన్నారు. భువనగిరి నియోజకవర్గంలో గత రెండు సంవత్సరాలలో సీఎంఆర్ఎఫ్ చెక్కులు ఎంత మంది అప్లై చేసుకుంటే అంత మందికి మంజూరు చేయించడం జరిగిందని అన్నారు పేద ప్రజలను ఆర్థికంగా నష్టపోకుండా వాళ్లను ఆర్థికంగా బలోపేతం చేయడం ఆరోగ్యశ్రీ పథకాన్ని 10 లక్షల వరకు పెంచి పేద ప్రజలకు నాణ్యతమైన వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్ బర్రె మహేందర్ కసరబోయిన సాయి నరేందర్ గోపి బాబు నువ్వుల రాజు ప్రభాకర్ తదితరులు పాల్గొనడం జరిగింది

# ఎవరు ఇబ్బంది పడితే మాకేం మేము అనుమతిస్తాం



**క్రైమ్ మిర్రర్ వికారాబాద్ జిల్లా ప్రతినిధి:** సినిమా షూటింగ్ పేరుతో షూటింగ్ నిర్వహించే వ్యక్తులే దౌర్జన్యంగా వాహనాలు ఆపడం విమర్శలకు తావునిస్తోంది. గురువారం వికారాబాద్ జిల్లా కేంద్రానికి కూతవేటు దూరంలో ఉన్న అనంతగిరి కొండపై సినిమా షూటింగ్ కోసం ఫారెస్ట్,రవాణా పోలీస్ శాఖ అధికారులు అనుమతి ఇచ్చినట్లు తెలుస్తుంది. వాహనదారులకు ముందస్తు సమాచారం లేకుండా అనంతగిరి కొండ పై ప్రవేట్ వ్యక్తులు వాహనాల రాకపోకలను నిలిపివేయడంతో అనేకమంది ఇబ్బందిపడ్డారు. నిత్యం వికారాబాద్ నుంచి తాండూర్ తాండూర్ నుంచి వికారాబాద్ వందలాది వాహనాలు తిరుగుతుంటాయి. ఇవేమీ మాకు పట్టవు ఎవరి ఇబ్బంది పడితే మాకేం అన్నట్లు సంబంధిత అధికారులు వ్యవహరిస్తూన్న తీరు గురువారం అనంతగిరిగుట్టపై అచ్చొచ్చినట్లు కనపడింది. ప్రభుత్వ అధికారులు మాత్రం అనుమతులు ఇచ్చి కార్యాలయంలో కూర్చోవడం సినిమా షూటింగ్ వారే బౌసర్లను పెట్టి వాహనాలు నిలిపివేయడంతో వాహనదారులు భయాందోళనకు గురైనట్లు తెలుస్తుంది. ఏది ఏమైనా అధికారులు అనుమతిస్తే మా వాహనాలు ఆపే అధికారం సినిమా షూటింగ్ వారికి ఎక్కడిది..?ఎవరిచ్చారని వాహనదారులు అధికారుల తీరుపై విమర్శలు చేశారు. ఏది ఏమైనా అనంతగిరి గుట్టపై సినిమా షూటింగ్ జరగడం మంచిదే కానీ షూటింగ్ పేరుతో సుమారు రెండు గంటలు వాహనాలు ఆపివేయడం ఎంత వరకు న్యాయమని ఈ విషయం తెలిసిన వారు చర్చించుకుంటున్నారు. సాధారణ వ్యక్తులు వాహనాలు ఆపే అధికారం లేదని, ఒక వేల ఆపితే పోలీస్,రవాణా శాఖల అధికారులు ఆపాలి కానీ షూటింగ్ నిర్వహించే వ్యక్తులకు మాత్రం మా వాహనాలు ఆపే అధికారం ఎవరిచ్చారని వాహనదారులు విమర్శలు చేశారు. ఇలాంటి సినిమా షూటింగ్ జరుగుతుందని ముందే వాహనదారులకు ఒక ప్రకటన రూపంలో ప్రభుత్వ అధికారులు తెలియజేస్తే బాగుంటుందని వారు అనుకుంటున్నారు. ఇలా వాహనదారులను ఇబ్బందులకు గురి చేసే సంబంధిత శాఖ అధికారులు తమ తీరును మార్చుకోవాలని వాహనదారులు కోరుతున్నారు.

## నిజమైన ఉద్యమకారులకు గుర్తింపు దక్కేలా చేస్తాం : కప్పాటి పాండురంగారెడ్డి



**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్):** తెలంగాణ ఉద్యమకారుల సమస్యలపై అధ్యయనం చేయడానికి ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కమిటీలో ఉద్యమ నాయకుడు తెలంగాణ జాగృతి రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు కప్పాటి పాండురంగారెడ్డి సభ్యుడిగా, సారథిగా తెలంగాణ జాగృతి వ్యవస్థాపక అధ్యక్షురాలు కవిత ఎంపిక చేశారు. పార్టీ ఏర్పాటు నేపథ్యంలో ప్రజల సమస్యలను లోతుగా అధ్యయనం చేసేందుకు తెలంగాణ జాగృతి వ్యవస్థాపక అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత సుమారు 30 అంశాలతో కూడిన అధ్యయన కమిటీలను ఏర్పాటు చేశారు. ఈ క్రమంలో తెలంగాణ ఉద్యమకారుల సమస్యలపై అధ్యయనం చేయడానికి ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కమిటీలో ఉద్యమ నాయకుడు తెలంగాణ జాగృతి రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు కప్పాటి పాండురంగారెడ్డి సభ్యుడిగా, సారథిగా ఎంపిక చేశారు. ఉద్యమకారులు సంక్షమ కమిటీకి నేతృత్వం వహించే అవకాశం వచ్చిన సందర్భంగా పాండురంగారెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో ఎంతో మంది నిస్వార్థంగా పనిచేశారని వారి త్యాగాలను, వారు పడ్డ కష్టాలను స్మరించుకుంటూ, వారికి అండగా నిలవడమే ఈ కమిటీ ప్రధాన ఉద్దేశమని, తెలంగాణ జాగృతి వ్యవస్థాపక అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఆదేశాల మేరకు దిశానిర్దేశంతో ఈ కమిటీని నియమించడం జరిగిందని పేర్కొంటూ, ??క్షేత్రస్థాయిలో ఉద్యమకారుల ప్రస్తుత ఆర్థిక, సామాజిక స్థితిగతులను అధ్యయనం, ?అనారోగ్యంతో లేదా ఆర్థిక ఇబ్బందులతో బాధపడుతున్న ఉద్యమకారులను గుర్తించడం, ?వారికి ప్రభుత్వం తరఫున ఎటువంటి సహాయ సహకారాలు అందించవచ్చో పరిశీలించి, సమగ్ర నివేదికను రూపొందించడం, ?నిజమైన ఉద్యమకారులకు తగిన గుర్తింపు దక్కేలా చూడటం కమిటీ యొక్క ముఖ్య ఉద్దేశాలని తెలిపారు.

## బంగ్లాదేశ్ లో మత దాడులను ఖండిస్తున్నాం. -కట్టెల



**యాదాద్రి భువనగిరి, జనవరి 08(క్రైమ్ మిర్రర్):** బంగ్లాదేశ్ లో గత కొన్ని సం,,రాలుగా మైనార్టీలైన హిందూ ప్రజలపైన జరుగుతున్న దాడులను ఖండిస్తున్నామని విద్యావంతుల వేదిక నాయకులు, న్యాయవాది కట్టెల లింగస్వామి పేర్కొన్నారు. ప్రపంచ వ్యాప్తంగా మైనార్టీ మత ప్రజలపైన దాడులు రోజురోజుకు పెరగడం పెరుగుతున్న మతోన్మాదానికి నిదర్శనమని ఆయన అన్నారు. జాత్యహంకార దాడులు, మత అహంకార దాడులు ప్రపంచ ప్రజల మధ్య సోదర భావాన్ని దెబ్బ తీస్తున్నాయని, మానవత్వానికి మంటలు రాజేస్తున్నాయని అన్నారు. ఆధిపత్యం కోసం మనుషులను చంపే మతం అసలు మతమే కాదని, ఏ మతం కూడా తోటి మనుషులను చంపమని చెప్పలేదని అది వారి మతానికే వ్యతిరేకమని ఆయన అన్నారు. ఏ దేశంలోనైన మతం పేరుతో, కులం పేరుతో, జాతి పేరుతో జరిగే దాడులను మానవత్వం ఉన్న ప్రజలందరూ ఖండిచాల్సిందేనని అన్నారు. మతం మత్తు తలకెక్కితే అది ఉన్మాదంగా మారి, ఇలా మనుషులను హత్యలు చేయిస్తుందని అన్నారు. మానవత్వం ఉన్న ప్రతీ మనిషి కులం పేరుతో, మతం పేరుతో, జాతి పేరుతో జరుగుతున్న దాడులను ముక్తకంఠంతో ఖండించాల్సిన అవసరం నేడు ఉందన్నారు. అందులో భాగంగానే బంగ్లాదేశ్ లో మతం పేరుతో హిందూ ప్రజల పైన జరుగుతున్న దాడులను ప్రతీ ఒక్కరు ఖండించాలని ఆయన అన్నారు.

# ఆచూకీ లేని సెంట్రల్ బ్యాంక్ గోల్డ్ అప్రైజర్..




**మర్రిగూడ(క్రైమ్ మిర్రర్):** మర్రిగూడ మండలంలో సెంట్రల్ బ్యాంక్ సేవలు, ప్రజలకు దొరికేవి అంతంత మాత్రమనే చెప్పుకోవాలి. గంట కొట్టి బందు పెట్టే ఈ బ్యాంక్ లల్లో అన్నీ అవాంతరాలే. ఆర్థిక ఇబ్బందులు ఎదురుకుంటున్న ప్రజలు, లోన్ ల కోసం బ్యాంక్ ల చుట్టు ప్రదక్షణాలు చెయ్యడం ఆనవాయితీగా మారింది.. ప్రభుత్వం నుండి వచ్చే లోన్ ల కోసం కొంతమంది, గోల్డ్ లోన్ కోసం మరి కొంతమంది అనేక రకాలుగా ఇబ్బంది పడుతున్నారు. అత్యవసర సమయాలలో డబ్బులు అవసరమైన ఖాతాదారులు, సెంట్రల్ బ్యాంక్ కు బంగారం తీసుకొని వెళ్లి, మొఖం మార్చుకొని వెనుతిరిగి రావలసిన పరిస్థితి కనపడుతుంది. బ్యాంక్ సిబ్బంది అందరూ ఉన్నప్పటికీ, గోల్డ్ అప్రైజర్ లేకపోవడం గమనార్హం. వారానికి ఒకటి లేదా రెండు రోజులు హాజరు పలికే, ఆయనపై అనేక విమర్శలు విన్నపడుతున్నాయి. సెంట్రల్ బ్యాంక్ మేనేజర్ నిర్లక్ష్యమా లేక పరిస్థితులు అలా ఉన్నాయా అనేది అర్థం కాని పరిస్థితి.. ఎంతోమంది గోల్డ్ లోన్ కోసం, సెంట్రల్ బ్యాంక్ కి వచ్చి వెనుతిరిగి వెళ్తున్నారు. గోల్డ్ అప్రైజర్ లేక ప్రజలు, అనేక రకాలుగా ఇబ్బందులు ఎదురుకుంటున్నారు. ఈ కారణంతో లోన్ ల టార్గెట్ ను పూర్తి చెయ్యలేకపోతున్నారు, ప్రైవేట్ బ్యాంక్ లకు బారులుతీస్తున్నారు. బ్యాంక్ సిబ్బంది. బ్యాంక్ మేనేజర్ నిర్లక్ష్యం కారణంగానే ఈ పరిస్థితి నెలకొన్నదని ప్రజలు భావిస్తున్నారు. బ్యాంక్ లో ఖాతాధారులకు, సిబ్బంది కనీస మర్యాద ఇవ్వడం లేదని అనేక ఆరోపణలు వినపడుతున్నాయి..

# సింగరేణి కి శాశ్వత సి అండ్ ఎండి, డైరెక్టర్ ఫైనాన్స్ లేక కార్మికుల సమస్యలు పరిష్కారం కావడం లేదు

**మంచిర్యాల, 8, జనవరి :** సింగరేణి కి శాశ్వత సి అండ్ ఎండి, డైరెక్టర్ ఫైనాన్స్ లేక కార్మికుల సమస్యలు పరిష్కారం కావడం లేదని గుర్తింపు సంఘం ఏఐటియుసి అధ్యక్ష, కార్యదర్శులు వాసిరెడ్డి సీతారామయ్య, కొరిమి రాజ్ కుమార్ లు తెలిపారు . రాష్ట్ర ప్రభుత్వం 47 వేల కోట్ల బకాయిలను వెంటనే సింగరేణి కి చెల్లించాలని, కొత్త గనులు వస్తేనే సింగరేణి కి మనుగడ అని వారు అన్నారు .ప్రెస్ క్లబ్ లో వారు గురువారం మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం వల్లే మారుపేర్లు, విజిలెన్స్ కేసులు, సొంత ఇంటి పథకం అమలు, పెర్క్ పై ఇన్ కం టాక్స్ చెల్లింపు సమస్యల పరిష్కారం కావడం లేదన్నారు . గుర్తింపు సంఘం కాలపరిమితి సెప్టెంబర్ 2026 వరకు ఉన్నదని, కొన్ని కార్మిక సంఘాలు కార్మికులను తప్పు దోవ పట్టిస్తున్నారని ఆరోపించారు .సింగరేణి కి రాష్ట్ర ప్రభుత్వం చెల్లించాల్సిన 47 వేల కోట్ల రూపాయల బకాయిలు వెంటనే ఇవ్వాలని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి గా డిమాండ్ చేశారు. సింగరేణి కి చెందిన బొగ్గు, విద్యుత్ ను రాష్ట్ర ప్రభుత్వం కు చెందిన విద్యుత్ సంస్థలు వాడుకొని 47 వేల కోట్ల రూపాయలు బకాయిలు పడ్డారని, వాటిని ఇంత వరకు సింగరేణికి చెల్లించక పోవడంతో సంస్థ ఆర్థిక పరిస్థితి అధ్వాన్నంగా తయారైందన్నారు. దీనివల్ల సంస్థ లో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు ఆగిపోయాయని, ముఖ్యంగా కార్మికుల కు ప్రతి నెలా వేతనాలు చెల్లింపులకు సంస్థ బ్యాంకు నుండి అప్పులు చేసి ఇవ్వడం జరుగుతుందన్నారు. సంస్థ లో యంత్రాలు పాత బడి మూలకు పడుతున్నాయని, డబ్బులు లేక కొత్త మిషనరీ కొనుగోలు చేయడం లేదని, దీని వల్ల పాత యంత్రాలతో బొగ్గు ఉత్పత్తి చేయడం వల్ల అనేక ప్రమాదాలు జరిగి కార్మికులు ఇబ్బందులు పడుతున్నట్లు తెలిపారు. సంస్థ కు కొత్త గనులు వస్తేనే మనుగడ కొనసాగుతుందని, లేకుంటే సంస్థ భవిష్యత్తులో కొనసాగడం కష్టమని, కొత్త గనులు ప్రైవేటు కు ఇవ్వకుండా సింగరేణి కి ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం సంస్థ కు శాశ్వత మైన సి అండ్ ఎండి ని మరియు డైరెక్టర్ ఫైనాన్స్ ను నియమించక పోవడం వల్ల గుర్తింపు సంఘం ఏఐటియుసి తో యాజమాన్యం అంగీకరించిన డిమాండ్ లపై అమలు కోసం సర్క్యులర్ జారీ కాకా కార్మికుల సమస్యలు పరిష్కారం కావడం లేదని, సంస్థ కు శాశ్వతమైన సి అండ్ ఎండి ని, డైరెక్టర్ ఫైనాన్స్ ను నియమించి సమస్యల ను పరిష్కరించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అదేవిధంగా మారుపేర్లు, విజిలెన్స్ కేసుల సమస్య, మెడికల్ బోర్డు ను నిర్వహించక పోవడం, సొంత ఇంటి పథకం అమలు, పెర్క్ పై ఇన్ కం టాక్స్ యాజమాన్యం చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని వివిధ సమస్యల ను పరిష్కరించాలని రాష్ట్ర ముఖ్యమంత్రికి వినతి పత్రం ఇచ్చి నెలలు గడిచినా ఇంత వరకు పరిష్కారం చూపకుండా రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుందని ఆరోపించారు. సింగరేణి సంస్థ అభివృద్ధి కోసం, కార్మికుల సంక్షేమం కోసం కోల్ బెల్ట్ శాసనసభ్యులు సిపిఐ ఎమ్మెల్యే కామ్రేడ్ కూనంనేని సాంబశివరావు తప్ప ఇతర పార్టీల కు చెందిన ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు చట్ట సభల్లో మాట్లాడకపోవడం విచారకరమన్నారు. సింగరేణి లో మితిమీరిన రాజకీయ జోక్యం వల్ల సంస్థ దివాలా తీసే పరిస్థితి ఉందని వారు ఆరోపించారు. గుర్తింపు సంఘం కాలపరిమితి 2026 సెప్టెంబర్ వరకు ఉన్న విషయం తెలిసి కొన్ని కార్మిక సంఘాలు కార్మికుల ను తప్పు దోవ పట్టిస్తున్నారని ఆరోపించారు. గత టిఆర్ఎస్ ప్రభుత్వం లో టిబిజికెఎస్ సంఘం రెండు సంవత్సరాలు గుర్తింపు సంఘం కాలపరిమితి ఉంటే ఆరు సంవత్సరాల వరకు ఉన్నా ఎన్నికలు పెట్టాలని ఎందుకు అడుగలేదని, పైగా ఎన్నికలు పెట్టొద్దని సింగరేణి భవన్ లో యాజమాన్యం తో కుమ్మక్కై సమావేశం నిర్వహించిన సంఘాలు ఏఐటియుసి గుర్తింపు సంఘం కాలపరిమితి ముగియకముందే ఎన్నికలు నిర్వహించాలని అడగడం హాస్యాస్పదంగా ఉందని, కార్మికులను తప్పు దోవ పట్టిస్తున్నారన్నారు. ప్రభుత్వ సంఘం ఐఎన్టీయుసి సింగరేణి కి రావాల్సిన 47 వేల కోట్ల రూపాయలు రాష్ట్ర ప్రభుత్వం పై ఒత్తిడి చేసి ఇప్పించడం చాతకాదు కానీ కార్మికుల సమస్యల పరిష్కారం లో ఏఐటియుసి వైఫల్యం చెందిందని ప్రచారం చేయడం సరైంది కాదని మండి పడ్డారు.



# ఉపాధి హామీ నర్సరీని మండల కంప్యూటర్ సెంటరును సందర్శించిన ట్రైని అసిస్టెంట్ కలెక్టర్ సాత్విక్ నాయక్

**ఆత్మకూరు(ఎం)క్రైమ్ మిర్రర్ జనవరి 08:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం గురువారం రోజున ట్రైని అసిస్టెంట్ కలెక్టర్(ఏసీఎల్బీ) సాత్విక్ నాయక్ మండల కేంద్రంలోని ఉపాధి హామీ కార్యాలయంలో కంప్యూటర్ విభాగం ఆపరేటర్ శ్రావణ్ కుమార్ ని పని వివరాలు అడిగి సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం పల్లెర్ల గ్రామ పంచాయతీలోని నర్సరీని సందర్శించి కూలీలు చేస్తున్న నర్సరీ పనులను మస్టర్లను పరిశీలించారు. వీరివెంటా ఉపాధి హామీ అడిషనల్ డిఆర్డీఓ గుర్రం సురేష్, ఎంపిఓ నారాగోని శ్యామ్ కుమార్ గౌడ్,ఉపాధి హామీ ఏపీఓ బొడిగే రమేష్ గౌడ్, టీఏలు ఏగు మల్లేష్ యాదవ్,జమాండ్ల యాదిరెడ్డి, పంచాయతీ కార్యదర్శి కోల మచ్చేందర్,ఎఫ్ఏ గుర్రం సురేష్,గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# మాజీ సర్పంచ్ భీంరెడ్డిని ఎమ్మెల్యే పరామర్శ

**క్రైమ్ మిర్రర్ వికారాబాద్ జిల్లా ప్రతినిధి:** వికారాబాద్ జిల్లా నవాబ్ పేట్ మండలం పులుమామిడి గ్రామ మాజీ సర్పంచ్ పి. భీంరెడ్డిని చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య పరామర్శించారు.గురువారం పులు మామిడి గ్రామంలోని భీం రెడ్డి గృహానికి ఎమ్మెల్యే కాలే యాదయ్య వెళ్లారు.అనారోగ్య కారణాలతో ఇంట్లోనే చికిత్స పొందుతున్న భీమ్ రెడ్డి యోగక్షమాలను ఎమ్మెల్యే అడిగి తెలుసుకున్నారు.ఆయన ఆరోగ్య పరిస్థితిపై కుటుంబ సభ్యులతో చర్చించారు.మెరుగైన వైద్యం అందించాలని,ఏ అవసరం వచ్చినా తాను అండగా ఉంటానని భరోసా ఇచ్చారు.మండల,గ్రామభివృద్ధిలో చురుగ్గా పాల్గొన్న భీమ్ రెడ్డి త్వరగా కోలుకుని తిరిగి ప్రజా సేవలోకి రావాలని ఎమ్మెల్యే తెలిపారు.

